## కాంగ్రెస్ ప్రభుత్వం.. రైతుల ప్రభుత్వం



**ప్రజాపక్షం/వంగూర్ :** కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కెవిఎన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం నూతన సంవత్సరంలో రాష్ట్రప్రజలకు శుభవార్త చెప్పిందన్నారు. రైతుభరోసా చెల్లింపు, భూమిలేనిపేదవారికి నగదు చెల్లింపు, కొత్తరేషన్‌కార్డుల అంశంపై మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. వ్యవసాయానికి అనువైన ప్రతి ఎకరాకు రూ.12వేలు, భూమిలేని ప్రతిరైతు కుటుంబాలకు సంవత్సరానికి రూ.12వేలు, అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్తరేషన్‌కార్డు ఇవ్వడం జరుగుతుందని ఆయన గుర్తుచేశారు. తెలంగాణ ప్రజలను గందరగోళానికి గురిచేసే ప్రతిపక్ష నాయకులకు మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు చెం పపెట్టు అని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు లాలు యాదవ్, వేమారెడ్డి, సంతోష్‌రెడ్డి, లక్ష్మ య్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ్‌కు జిల్లెల్ల రాములు శుభాకాంక్షలు



**ప్రజాపక్షం/కల్వకుర్తిరూరల్ :** తెలంగాణ రాష్ట్ర డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సెక్రటేరియట్ ఉద్యోగ సంఘం ఎన్నికలలో ప్రధాన కార్యదర్శిగా భారీమెజార్టీతో విజయం సాధించిన జరుపులావత్ ప్రేమ్‌ను ఆదివారం మాజీసర్పంచ్ జిల్లెల్ల రాములు సెక్రటేరియట్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మారుమూల రెడ్యాతండాకు చెందిన ప్రేమ్‌రాష్ట్ర సెక్రటేరియట్‌లో సంఘం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికకావడంపట్ల హర్షం వ్యక్తం చేశారు. మున్ముందు మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఆయనవెంట జిల్లా కాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, జిల్లెల్ల దేవాలయ చైర్మన్ రవిగౌడ్, రమణగౌడ్, శ్రీను ఉన్నారు.

## విద్యానిధికి రూ.51 వేల విరాళం



**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి :** మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముందు చూపుతో ఏర్పాటు చేసిన మహబూబ్‌నగర్ విద్యా నిధికి లక్ష్మీ నరసింహా స్వామి దేవాలయ సుందరీకరణ కమిటీ అధ్యక్షులు పోల శ్రీనివాస్ మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రూ.51 వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పోల శ్రీనివాస్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణయ్య, మల్లేష్, ఆర్ తిరుపతయ్య, భాస్కర్, రాఘవేందర్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

### రూ.2 లక్షల విరాళం అందించిన రిషి విద్యా సంస్థల డైరెక్టర్లు



మహబూబ్‌నగర్‌లో విద్యా నిధి ఎంతోమంది పేద విద్యార్థులకు ఉపయోగపడుతుందని రిషి విద్యా సంస్థల డైరెక్టర్లు పూజిత మోహన్ రెడ్డి, చంద్రకళ, సుశాంత్ కృష్ణ తెలిపారు. అందుకు మా వంతు సహకారం అందించాలనే సంకల్పంతో రెండు లక్షల రూపాయలను అందిస్తున్నామని వారు ఎమ్మెల్యేకు తెలిపారు. ఎమ్మెల్యే ఆశయం మహబూబ్‌నగర్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా అభివృద్ధి చేయుటకు మా వంతు కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మీరు ఇచ్చిన ఈ ప్రోత్సహం మాకు మరింత బలం ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ముడా చైర్మన్ లక్ష్మ ణ్ యాదవ్, రిషి డైరెక్టర్లు పూజిత మోహన్ రెడ్డి, చంద్రకళ, సుశాంత్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

### జిల్లా ఎస్‌పి యోగేష్ గౌతమ్



**ప్రజాపక్షం / నారాయణపేట :** శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఈ నెల రోజుల పాటు జనవరి 31 వరకు 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని జిల్లా ఎస్‌పి యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి మాట్లాడుతూ 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లే కుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు , ఊరేగింపులు, ధర్నాలు, ఫంక్షన్ హాల్ లో కార్యక్రమాలు, నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపా రు. అనుమతులు లేకుండా పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ యాక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేదంలో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందూర పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునే అనుమతులు తీసుకోవాలని ఎస్‌పి కోరారు.

## మద్యం సేవించి వాహనాలు నడపొద్దు



**ప్రజాపక్షం / నారాయణపేట :** జిల్లా కేంద్రంలో ఎస్ఐ గాయత్రి ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం నారాయణపేట పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. పలు వాహనదారులకు బ్రీత్ అనలైజర్‌తో డ్రంకన్ కండిషన్ తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శిక్షణ ఎస్ఐ గాయత్రి మాట్లాడుతూ వాహనదారులు మద్యంసేవించి వాహనాలు నడపరాదని మద్యం సేవించి వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయే అవకాశం ఉంటుందని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి జరిమానా తో పాటు జైల్ శిక్ష విధించడం జరుగుతుందని, మద్యం సేవించిన కేసులు పునరావృత్తం అయితే వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుందని దాంతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఆంజనేయులు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## కోనేరు బావిలో పడి యువకుడు మృతి



**ప్రజాపక్షం/ధన్వాడ :** మండల కేంద్రంలో స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయ కోనేరులో నిన్న రాత్రి బాలస్వామి అనే యువకుడు బావిలో పడి గల్లంతయ్యాడు. ఫైర్ సిబ్బంది పోలీస్ సిబ్బంది సాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. బావిలో ఉన్న నీరును మోటార్ సాయంతో బయటికి వదిలారు. ఆదివారం సాయంత్రం మృతదేహం బయటికి తీసి కేసు నమోదు చేసి పోస్టుమార్టంకు జిల్లా ఆసుపత్రికి తరలించారు. అనంతరం మృతదేహానికి కుటుంబ సభ్యులకు అప్పగిస్తామన్నారు.

# చర్లపల్లికి 25 జతల రైళ్లు

### నేడు రైల్వే టర్మినల్ ప్రారంభం



**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి :** రెండు సార్లు వాయిదా పడ్డ రూ.432 కోట్ల వ్యయంతో అత్యంత ఆధునికంగా నిర్మించిన చర్లపల్లి రైల్వే టర్మినల్ ఎట్టకేలకు సోమవారం ప్రారంభం కానుంది. దేశ ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రారంభించనున్న ఈ కార్యక్రమంలో నేరుగా కేంద్ర రైల్వే అశ్విని వైష్ణవ్, కేంద్ర గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి, మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్, దక్షిణ మధ్య రైల్వే శాఖాధికారులు హాజరు కానున్నారు. గత నవంబర్ 30, డిసెంబర్ 28న ఈ రైల్వే స్టేషన్‌ను ప్రారంభించాలని తలపెట్టినా వివిధ కారణాల వల్ల వాయిదా పడింది. అంతర్జాతీయ విమానాశ్రయాన్ని తలదన్నే విధంగా తొమ్మిది ప్లాట్‌ఫారాలతో నిర్మించిన చర్లపల్లి రైల్వే టర్మినల్ అందుబాటులోకి రావటం వల్ల గ్రేటర్ హైదరాబాద్‌లో ప్రస్తుత సికింద్రాబాద్, హైదరాబాద్ (నాంపల్లి), కాచిగూడ రైల్వే స్టేషన్లపై నానాటికీ పెరిగిపోతున్న ప్రయాణీకుల ఒత్తిడి తగ్గనుంది. ప్రస్తుతం ఉన్న చర్లపల్లి రైల్వే స్టేషన్ సమీపంలోని ఈ రైల్వే టర్మినల్ మీదుగా 25 రైళ్ల జతలు రాకపోకలు కొనసాగించే వీలుగా నూతన రైల్వే లైన్లను ఏర్పాటు చేసారు. వృద్ధులు, దివ్యాంగ ప్రయాణీకులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా రైల్వే స్టేషన్‌లోని ప్లాట్‌ఫారాలకు చేరుకొని బయటకు వెళ్లేందుకు గాను 6 ఎస్కులేటర్లు, లిఫ్టులు ఏర్పాటు చేసారు. దీంతో పాటు ఇక్కడ ఏర్పాటు చేసిన మూడు ఫుట్ ఓవర్ బ్రిడ్జిలలో ఒకటైన ఫుట్ ఓవర్ బ్రిడ్జి దక్షిణ మధ్య రైల్వేలో అతి పెద్దదిగా 12 అడుగుల వెడల్పుతో నిర్మించారు. గతంలో ఇక్కడ ఉన్న 4 ప్లాట్‌ఫారాలకు మరో ఐదింటిని అదనంగా నిర్మించి రెండింటిని ఎంఎంటిఎస్ రైళ్ల కోసం కేటాయిస్తున్నారు. దక్షిణ భారత్‌లోని వివిధ నగరాలకు, విశాఖ, కలకత్తా వైపు వెళ్లే అన్ని రైళ్లు ఇకపై చర్లపల్లి రైల్వే స్టేషన్‌లో ప్రయాణీకుల రాకపోకలకు అందుబాటులో ఉంటుంది. స్టేషన్ ప్రారంభంలో అనౌన్స్‌మెంట్ బోర్డులు, విశాలమైన కార్లు, ద్విచక్ర వాహనాల పార్కింగ్ ప్రాంతాలు, లోప ల 6 బుకింగ్ కౌంటర్లు, కేఫ్‌టేరియా, మహిళా, పురుష ప్రయాణీకులకు అధునిక మౌలిక వసతులతో కూడిన వెయింటింగ్ హాళ్లతో పాటు తొలి సారిగా ప్రయాణీకులు పడుకొనే వీలుగా గదుల సౌకర్యం, వైఫై ఏర్పాటు చేసారు.

### పలు రైళ్లకు ఇకపై ఫిట్‌నెస్ ఇక్కడే

పలు ప్రాంతాలకు రాకపోకలు చేసే రైళ్లు ఇకపై చర్లపల్లి రైల్వే టర్మినల్ స్టేషన్ ఆరిజినేటింగ్ పాయింట్‌గా మారనుంది. రైళ్ల ప్లాట్‌ఫారాలు చేరుకొని ప్రయాణీకులను తీసుకొని వెళ్లే మందు పూర్తి స్థాయిలో సిబ్బంది చెకింగ్ చేసి రైలు వెళ్లేందుకు ఎలాంటి ఇబ్బందులు లేవంటూ ఫిట్‌నెస్ ఇవ్వాల్సి ఉంటుంది. దీని కోసం రైళ్ల ఇంజన్లు, వీల్స్, బోగీల్లో విద్యుత్, మంచి నీరు, పారిశుధ్యం, టాయిలెట్లు, తదితర విషయాల్లో రైల్వే ఇంజనీరింగ్ విభాగానికి చెందిన మెకానిక్ బృందం తనిఖీలు చేసి ఏదైనా చిన్న లోపాలు కనపడితే మరమ్మత్తులతో సరి చేసేందుకు ఇక్కడ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది.

### పూర్తి స్థాయిలో నీరు , విద్యుత్, వైఫై

ఈ మార్గంలో ప్రయాణించే రైళ్లతో పాటు రైల్వే స్టేషన్, ప్రయాణీకులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మంచి నీటి సౌకర్యాన్ని15 లక్షల గ్యాలన్ల కెపాసిటితో నీటి ట్యాంకర్లు, మరో 3 లక్షల గ్యాలన్ల కెపాసిటీతో అండర్ గ్రౌండ్ స్టోరేజి ఏర్పాట్లు చేసారు. దీంతో పాటు విద్యుత్ ఆధారంగా నడిచే రైళ్లతో పాటు ఎక్కడా ఎలాంటి విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా ఉండేందుకు గాను సోలీర్ పానెళ్లతో ఏర్పాటు చేసారు.

## సిఎంఆర్ బాలికల హాస్టల్ బాత్రూం వీడియో ఉదంతంలో ఇద్దరి రిమాండ్




**ప్రజాపక్షం/మేడ్చల్ జిల్లా ప్రతినిధి :** మాజీ మంత్రి మల్లారెడ్డికి చెందిన సిఎంఆర్ ఇంజనీరింగ్ కాలేజీ బాలికల హాస్టల్ బాత్రూం గదుల్లోంచి వీడియోలు చిత్రీకరించారన్న ఉదంతంలో మేడ్చల్ పోలీసులు ఇద్దరిని అరెస్టు చేసారు. గత బుధవారం తమ బాత్రూం గది వెనుక ఓ వ్యక్తి తచ్చాడుతూ వీడియో తీస్తున్న విషయాన్ని గమనించిన ఓ విద్యార్థిని సహ విద్యార్థినులకు తెలియచేయటం, ఆతర్వాత కాలేజీ యాజమాన్యానికి ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవటంతో గురువారం రాత్రి తెల్లవారు జాము వరకు విద్యార్థినులు, విద్యార్థి సంఘాలు ఆందోళన చేపట్టిన విషయం విదితమే. ఈ క్రమంలో రంగంలోకి దిగిన పోలీసులు మేడ్చల్ పోలీస్ స్టేషన్‌లో ఈ ఉదంతంపై బిఎన్‌ఎస్ 77,125,49,299 సెక్షన్ 11,12,16,17 పోక్సో చట్టం కింద కేసులు నమోదు చేసి కాలేజి చైర్మన్ చామకూర గోపాలరెడ్డితో పాటు ఏడుగురిని నిందితులుగా చేర్చి దర్యాప్తు ప్రారంభించారు. ఏ1గా నంద కిషోర్‌కుమార్, ఏ2గా గోవింద్ కుమార్, ఏ3గా ధనలక్ష్మి , ఏ4గా అల్లం ప్రీతిరెడ్డి, ఏ5గా కాలేజి ప్రిన్సిపాల్ అనంత నారాయణ, ఏ6గా కాలేజి డైరెక్టర్ మద్దిరెడ్డి జగన్ రెడ్డిలపై కేసు నమోదు చేసారు. నిందితుల్లో నందకిషోర్, గోవింద్ కుమార్‌లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని పోలీసులు తెలిపారు.

## సమగ్ర శిక్షా ఉద్యోగుల డిమాండ్లు వెంటనే పరిష్కరించాలి

**ప్రజాపక్షం / నారాయణపేట :** జిల్లా కేంద్రంలోని ధర్నా సెంటర్ దగ్గర ఆదివారం సమగ్ర శిక్షా ఉద్యోగులతో పాటు వారి పిల్లలు కూడా తమ నిరసనను తెలిపారు. ఈ కార్యక్రమానికి సిపిఎం నారాయణపేట జిల్లా కార్యదర్శి వెంకట్రాంరెడ్డి మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సిద్ధిస్తే కాంట్రాక్ట్ , ఔట్సోర్సింగ్ వ్యవస్థ ఉండదని అందరిని పర్మినెంట్ చేస్తామన్న తెలంగాణకు 10 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పరిపాలించిన కెసిఆర్ పట్టించుకోలేదన్నారు. ప్రజాపాలన అంటున్న ప్రస్తుత ముఖ్యమంత్రి వీరి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్న సుప్రీం కోర్టు తీర్పును కూడా పాలకులు అపహస్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే సమగ్ర శిక్ష ఉద్యోగులను చర్చలకు పిలవాలి. వారిని విద్యశాఖలో విలీనం చేసి వారిని తక్షణమే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






## క్రికెట్ పోటీలను ప్రారంభించిన కౌన్సిలర్ మహేష్

**ప్రజాపక్షం / నారాయణపేట :** మండలంలో చిన్న జట్రం గ్రామంలో సంక్రాంతి సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ చిన్నజట్రం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభానికి ముఖ్య అథితిగా నారాయణపేట తొమ్మిదవ వార్డ్ కౌన్సిలర్ , అంబేద్కర్ జాతర జిల్లా అధ్యక్షులలు యు. మహేష్ వచ్చి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ మెరుగైన శారీరక , మానసిక ఆరోగ్యం నుండి లాభదాయకమైన వృత్తిని సంపాదించే అవకాశం వరకు క్రీడలు ఆడటం వలన అనేక ప్రయోజనాలు ఉన్నాయి. శారీరక ఆరోగ్యం మాత్రమే కాదు క్రీడలు ఆడటం వలన మానసిక ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది. క్రీడలు , ఆటల ఉత్తమ ప్రయోజనాల్లో ఇది ఒకటి ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ నగేష్ తిమ్మయ్య, రాజు, నరేందర్ ,చంటి , ఆశోక్ , అరుణ్ , భారత్ , వెంకి తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయులుకు ఆర్థిక సాయం



**ప్రజాపక్షం/వంగూర్ :** మండలపరిధిలోని తిప్పారెడ్డిపల్లి గ్రామానికిచెందిన సివిల్స్ ఇంటర్వ్యూకు ఎంపికైన గోకమల్ల ఆంజనేయులుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం లక్షరూపాయల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థికశాఖ మంత్రి మల్లుభట్టివిక్రమార్క, సిపిఐరాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యేకూనంనేని సాంబశివరావు, అధికారులు ఉన్నారు.

## కాంగ్రెస్‌నేతకు ఎమ్మెల్యే అభినందన



**ప్రజాపక్షం/వెల్దండ :** జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ సభ్యులుగా ఇటీవల నియమితులైన మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు ఎం.మోతిలాల్‌నాయక్‌ను ఆదివారం ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి శాలువాకప్పి శుభాకాంక్షలు ,అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పిసిసి సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, భట్టుకిషన్‌రెడ్డి, కిసాన్‌సెల్ తాలుకా అధ్యక్షులు పర్వత్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ నాయకులు వెంకటేశ్వర్‌గౌడ్, తక్కళ్లపల్లి శేఖర్, శ్రీనివాస్‌యాదవ్, రాములు యాదవ్, గోపాల్‌నాయక్, వెంకటయ్య పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించిన వైస్‌చైర్మన్



**ప్రజాపక్షం/కల్వకుర్తి :** కల్వకుర్తి వ్యవసాయమార్కెట్‌ను ఆదివారం వ్యవసాయ మార్కెట్ వైస్‌చైర్మన్ పండిత్‌రావు సందర్శించి వేరుశనగ రైతులతో మాట్లాడారు. మార్కెట్‌కు వచ్చిన రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్‌సెక్రటరీ భగవంత్, సూపర్‌వైజర్లు శ్రీధర్, విజయభాస్కర్ పాల్గొన్నారు.

## కేసు నమోదు

**ప్రజాపక్షం/అచ్చంపేట :** భూవివాదంలో తప్పుడు రిజిస్ట్రేషన్ చేసినందుకు అమ్రాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇద్దరి తహసీల్దార్లను , ఒక నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు అమ్రాబాద్ ఎస్ఐ రజిని తెలిపారు. ఎస్ఐ వివరాల ప్రకారం అమ్రాబాద్ పట్టణానికి చెందిన మాలే శంకరయ్య తండ్రి ఎల్లయ్యకు వంశపారంపర్యంగా భూమి వచ్చింది. సర్వేనెంబర్ 900లో ఒక ఎకరం పదిగుంటల భూమి బదలాయింపు అయ్యింది ఇట్టిభూమి గ్రామ అవసరాల నిమిత్తం ఒక ఎకరం దానపూర్వకంగా ఇచ్చారు. మిగిలిన పదికుంటలు స్థానికుడైన మహ్మద్‌ఆలీ గతంలో పనిచేసిన తహసీల్దార్లు కృష్ణయ్య, పవుల్‌తో కుమ్మక్కై ఎలాంటి దస్తావేజులు లేకుండా పదికుంటలు పట్టాచేసుకున్నారు. ఈవిషయంపై భూయజమాని శంకరయ్య కోర్టును ఆశ్రయించగా ఇద్దరి తహసీల్దార్లు, నిందితుడి మహ్మద్‌ఆలీపై కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ రజిని తెలిపారు.

## గ్రామీణ వైద్యుల సేవలు వెలకట్టలేనివి





### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి :** గ్రామీణ ప్రాంతాల్లో వైద్యం చేసే గ్రామీణ వైద్యుల సేవలు వెలకట్టలేనివి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ పట్టణంలోని విజన్ గార్డెన్‌లో గ్రామీణ వైద్యులు నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి మీ సమస్యలను తీసుకువెళ్లి న్యాయం చేస్తానని, అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అంతకుముందు గ్రామీణ వైద్యులు ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి, రక్తదాతలకు ప్రశంసా పత్రాలను అందజేశారు. దేవరకద్రలో పనిచేస్తున్న ఆర్‌ఎంపి డాక్టర్ సర్దార్ కూతురుకు నారాయణ పేట ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఎంబిబిఎస్ సీట్ రావడంతో అమ్మాయిని ఎమ్మెల్యే ప్రశంసించి, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ముడా చైర్మన్ లక్ష్మ ణ్ యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు ప్రవీణ్ కుమార్, సాన్వి హాస్పిటల్ డాక్టర్ వాసు చైతన్య, గ్రామీణ వైద్యుల సంఘం, శ్రీనివాస్, సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### అభివృద్ధి ఎట్టి పరిస్థితుల్లో ఆగిపోరాదు

మహబూబ్‌నగర్ పట్టణంలో అభివృద్ధి ఎట్టి పరిస్థితుల్లో ఆగిపోరాదని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ లోని భగీరథ కాలనీ లో ఆయన పర్యటించి ప్రజల సమస్యల్ని తెలుసుకున్నారు. భగీరథ కాలనీలో నిర్మాణం చేస్తున్న సెప్టిక్ ట్యాంక్ ఔట్ లెట్ పనులను పరిశీలించారు. అనంతరం భగీరథ కాలనీలో నిరుపయోగంగా ఉన్న నిర్మాణం చేయాలని ముండా చైర్మన్ లక్ష్మ ణ్ యాదవ్ ఆదేశాలు జారీ చేశారు. అనంతరం కాలనీలో ఉన్న వాటర్ ట్యాంక్ ను ఆయన పరిశీలించారు. నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణం పూర్తి అయిన వెంటనే ఈ ట్యాంక్ ను నిర్వీర్యం చేయాలని ఆయన అధికారులకు ఆదేశాలు జానీచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ముడా చైర్మన్ లక్ష్మ ణ్ యాదవ్, కౌన్సిలర్ ప్రశాంత్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**ప్రజాపక్షం/అచ్చంపేట :** రాష్ట్రప్రభుత్వం మాటనిలబెట్టుకొని రైతుభరోసా విడుదల చేసిందని గ తంలో మాట ఇచ్చి నిలబెట్టుకున్న ప్రభుత్వమని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆ రు పథకాలను అమలుపర్చడంతోపాటు రైతుభరోసాకు ఆమోదముద్రవేసిన ఘనత తమప్రభుత్వాని కి చెల్లిందన్నారు. నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్లు 3వేల ఇండ్లకు త్వరలో శంకుస్థాపన చేస్తామన్నారు. బిసి రిజర్వేషన్లు, నూతన మండలాల ఏ ర్పాటు, రేషన్‌కార్డులజారీ , సన్న బియ్యం పంపిణీ మొదలైన సంక్షేమపథకాలపట్ల నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వ పథకాలు అన్ని అమలుచేయడంతో పా టు సంక్షేమ పథకాలపై తమ ప్రభుత్వం కృషిచేస్తుందని అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటిశ్రీనివాసులు అన్నారు. ఆదివారం ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ఆరుపథకాలతోపాటు చెప్పనిపథకాలు గృహనిర్మాణాలు, రోడ్లు,విద్యుత్‌స్తంభాలు మంజూరుచేశారని విద్యుత్, సాగునీటికి ఇబ్బందిలేకుండా మానిటరింగ్ కమిటితో అభివృద్ధిచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## లక్ష్మారెడ్డికి ఫతేపూర్ ఆలయ కమిటీ ఘన స్వాగతం

**ప్రజాపక్షం/జడ్చర్ల:** జడ్చర్ల నియోజకవర్గంలోని నవపేట మండలం ఫతేపూర్ గ్రామంలో మైసమ్మ దేవాలయ కమిటీ సభ్యులు మాజీ మంత్రి, జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డికి ఘన స్వాగతం పలికారు ఆదివారం నవాబుపేట మండలం పర్వతాపూర్ మైసమ్మ దేవాలయ జాతర బ్రహోత్సవాల సందర్భంగా అలయకమిటీ చైర్మన్ జగన్ మోహన్ రెడ్డి కార్యదర్శి మాదనీశ్వర్ రెడ్డి మాజీ మంత్రి లక్ష్మారెడ్డి స్వాగతం పలికి సత్కరించారు. అ మ్మ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి మాజీ జడ్పీవైస్ చైర్మన్ కొడుగల్ యాదయ్య, మాజీ జడ్పీటీసీ రవీందర్ రెడ్డి, ఎంపీపీ ఆనంతయ్య, పిఎసిఎస్ చైర్మన్ నర్సిములు. తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిజం వృత్తి పవిత్రమైనది: మధుగౌడ్




**ప్రజాపక్షం / పెబ్బేరు :** పెబ్బేరు మున్సిపాల్టీ సమావేశ మందిరంలో టియుడబ్ల్యుజె యూనియన్ ఆధ్వర్యంలో సభ్యత్వం ప్రారంభోత్సవం వనపర్తి జిల్లా పెబ్బేరు శ్రీరంగాపురం మండలాల విలేకరుల ఆధ్వర్యంలో ఈ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గుంద్రాతి మధుగౌడ్ ముఖ్య అథిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల విలేకరులు వారి సమస్యలను రాష్ట్ర, జిల్లా నాయకులకు తెలియజేశారు. అనంతరం రాష్ట్ర నాయకులు మధుగౌడ్ మాట్లాడుతూ తమ సమస్యలను గతంలో జిల్లా అధ్యక్షుడిగా ఉన్నప్పటి నుంచి ఉచిత విద్య అనేది మన వనపర్తి జిల్లా నుంచే ప్రొసిడింగ్ కాపీ ఇప్పించానని ఆయన తెలియజేశారు. ఎంతో మంది పాత్రికేయులకు వైద్యం కూడా ఉచితంగా చేయించామని, వైద్య విభాగానికి ఒక ప్రధాన సభ్యుని కూడా జిల్లా కేంద్రంలో పెట్టామని తెలియజేశారు. ఈ కార్యక్రమం ఇంత విజయవంతంగా చేసిన ఉమ్మడి మండలాల విలేకరులకు, సహకరించిన తోటి పాత్రికేయ పెద్దలకు మిత్రులకు పెబ్బేరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జి. బాలవర్ధన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజె, ఐజెయు రాష్ట్ర నాయకులు , జిల్లా నాయకులు , పెబ్బేరు, శ్రీరంగాపూర్ పాత్రికేయులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండ సిఎంఆర్‌ఎఫ్





**ప్రజాపక్షం/వీపనగండ్ల :** అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు సిఎంఆర్‌ఎఫ్ పథకం అండగా నిలుస్తుందని నాగర్‌కర్నూల్ జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నర్సింహ అన్నారు. మండల పరిధిలోని కల్వరాల గ్రామానికి చెందిన చిన్న నర్సింహ ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో మెరుగైన చికిత్స పొందగా రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో సిఎంఆర్‌ఎఫ్ పథకం ద్వారా రూ.25,500 చెక్కును బాధితునికి నాగర్ కర్నూల్ జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నర్సింహ అందజేశారు. కాగా మండల పరిధిలోని తూముకుంట గ్రామానికి చెందిన కేశపాగ రవి అనే వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో మెరుగైన వైద్య చికిత్స పొందడంతో వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహయ నిధి పథకం ద్వారా మంజూరైన రూ. 1.50,0 00 విలువ చేసే చెక్కును బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వాళ్ల మదన్ మోహన్ రావు అందజేశారు.

### కొత్తకోటలో...

ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు కనిమెట్ట గ్రామంలో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు లబ్ధిదారుల ఇంటికి వెళ్లి మాజీ సింగిల్ విండో డైరెక్టర్ గుంత రమణ, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు నరుకుల యాదగిరిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సాయన్న గౌడ్ , మంద వెంకటన్న, కోటేశ్వర్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, సిపి పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ మహాసభలకు డిహెచ్‌పిఎస్ నాయకులు

**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** అఖిలభారత దళితహక్కుల ఉద్యమం రెండో జాతీయ మహాసభల సందర్భంగా హైదరాబాద్‌లో ఈనెల 5,6,7 తేదిల్లో జరుగుతున్న మహాసభల సందర్భంగా మొదటిరోజు ఆదివారం జరుగుతున్న బహిరంగసభకు తాడూరు మండలం నుండి డిహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ముభరత్ ఆధ్వర్యంలో తరలివెళ్లారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యంవచ్చి 77 సంవత్సరాలుపూర్తి చేసుకున్న నేటికి అట్టడుగువర్గాలైన దళితుల అభ్యున్నతికోసం భారతరాజ్యాంగంలో పొందుపర్చిన హక్కులునేటికి దళితులదరిచేరడం లేదన్నారు. తరతరాలుగా అణచివేత అంటరానితనం వివక్షత దోపిడిపీడనాలకింద నలిగిపోతున్న అట్టడుగువర్గాల అభివృద్ధి లక్ష్యంగా దేశవ్యాప్తంగా దళిత సామాజిక న్యాయం విద్య,వైద్యం వ్యాపారాన్ని రద్దుచేయాలని , ఉద్యోగ ఉపాధి అవకాశాలకోసం దేశసంపదలో దళితులవాటా కోసం సమరశంఖం పూరించడానికి ఈమహాసభలు జరుగుతున్నాయని అన్నారు.కార్యక్రమంలో డిహెచ్‌పిఎస్ తాడూరు మండల ప్రధాన కార్యదర్శి కొమ్మురాము, నాయకులుపాల్గొన్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన చల్లా నరసింహారెడ్డి



ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి : రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని జూబ్లీ హిల్స్‌లోని ఆయన నివాసంలో టియుఎఫ్‌ఐ డిసి చైర్మన్ చల్లా నరసింహారెడ్డి ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భండానూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు.

# మహానగరి

## నేడు సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ ప్రారంభోత్సవం

ప్రజాపక్షం/షాబాద్: సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ ప్రారంబోత్సాహానికి సోమవారం స్పీకర్, మంత్రులు రానున్నట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ పీసరి సురేందర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅథితులుగా స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రులు శ్రీధర్‌బాబు, తుమ్మల నాగేశ్వర్‌రావు, సీతక్క, విప్ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కాలే యాదయ్య, రాంమోహన్ రెడ్డి, మనోహర్‌రెడ్డి, వీర్లపల్లి శంకర్ హాజరు అవుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి పార్టీ శ్రేణులు హాజరుకావాలని సురేందర్‌రెడ్డి కోరారు.

## బృందావన్ మెడోస్ కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి

కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



**ప్రజాపక్షం/ఎల్‌బి నగర్:** బృందావన్ మెడోస్ కాలనీ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. ఆదివారం డివిజన్‌లోని శివారు కాలనీ అయిన మెడోస్ కాలనీకు కాలనీ వాసులతో కలిసి పర్యాటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ లచ్చిరెడ్డి మాట్లాడుతూ వీధి దీపాలు, భూగర్భ డ్రైనేజీ, వాటర్ పైప్‌లైన్‌లు పలు సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. కాలనీల్లో నెల కొన్న సమస్యలు క్షేత్ర స్థాయిలో పరిశీలించి వాటిని అవసరమైన సౌకర్యాలు కల్పించడానికి ప్రణాళిక సిద్ధం చేసి ఉన్నత అధికారులకు నివేధిక సమర్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు శశికాంత్, జనరల్ సెక్రటరీ జగన్మోహన్ చారి, ట్రెజరర్ వేణు, సభ్యులు ప్రభాకర్, రాఘవేందర్,రమణ, సందీప్, వెంకట్, ప్రియా, మాలతి, సైదమ్మ, అరుణ, పార్టీ నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, పవన్‌రెడ్డి, కిషోర్ కుమార్, సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


## పెద్దమ్మ దేవాలయ నిర్మాణానికి స్థలం కేటాయించాలి

ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని కలిసిన నానక్‌నగర్ యాదవ సంఘం నాయకులు



**ప్రజాపక్షం/యాచారం :** మండల పరిధిలోని నానక్‌నగర్ గ్రామంలో పెద్దమ్మ దేవాలయం నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని కోరుతూ ఆదివారం పెద్ది రాజు పెద్దమ్మ యాదవ సంఘం అధ్వర్యంలో ఎంఎల్‌ఎ మల్‌రెడ్డి రంగారెడ్డి కి వినతి పత్రం అంద జేశారు. మల్‌రెడ్డి రంగారెడ్డి సైతం భూమి కేటాయిస్తామని హామి ఇచ్చారు. ఈసందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ కంచే పెద్దమ్మ గుడికి ప్రభుత్వం నుండి స్థలం కేటాయించేందుకు తమ వంతుగా కృషి చేస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తుందన్నారు. ఎంఎల్‌ఎ మల్‌రెడ్డి రంగారెడ్డి గారికి వారు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు బర్ల మల్లేశ్ యాదవ్, బైకని శ్రీశైలం యాదవ్, నక్క పాండు, నర్ల శేఖర్, నర్ల కొమురయ్య, బైకని జంగయ్య, గోసుల శ్రీశైలం, బైకని శివ, నర్ల విష్ణువ్‌కుమార్, గోసుల శివ, తదితరులు పాల్గోన్నారు.

## గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



**ప్రజాపక్షం/నార్సింగి:** గండిపేట మండలం వట్టినాగులపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజును ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయమన్నారు. ఈ సందర్భంగా నార్సింగి మున్సిపాలిటీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొద్దు ధర్మపురి ముదిరాజ్ తో కలిసి నూతనంగా ఎన్నికైన గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్‌ను పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియ జేశామన్నారు. కార్యక్రమంలో కుమ్మరి శేఖర్, బుడాల అరుణ్ కుమార్ ముదిరాజ్,తారా సింగ్, కుమ్మరి చంద్రయ్య, చిగురు బాలరాజ్ ముదిరాజ్, అల్లం కిష్టయ్య యాదవ్, మంగళవారం కృష్ణ యాదవ్, కొండె కృష్ణా యాదవ్, సోమయాల మల్లేష్ ముదిరాజ్, మొద్దు వినాయ్ ముదిరాజ్, కుమ్మరి లక్ష మాన్, మొద్దు రాకేష్ ముదిరాజ్, భాపాన్ సాయి తివారీ పాల్గొన్నారు.

## నుమాయిష్‌కు పోటెత్తిన సందర్శకులు

**హైదరాబాద్ :** నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో ప్రారంభమైన అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శన (నుమాయిష్)కు ఆదివారం సందర్శకులు భారీగా తరలివచ్చారు. వందల సంఖ్యలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌లో తమకు అవసరమైన వస్తువుల్ని కొనుగోలు చేసి తీసుకెళ్తున్నారు. కుటుంబ సమేతంగా నగరం నలు మూలల నుంచి ప్రజలు ఎగ్జిబిషన్ చూసేందుకు వస్తున్నారు. సాయంత్రం వేళ ఎగ్జిబిషన్ మైదానం చుట్టుపక్కల ప్రాంతాల్లో రోడ్లన్నీ సందర్శకులతో రద్దీగా కనిపించాయి. ఏటా కొత్త ఏడాది ప్రారంభంలో నగరవాసులను పలకరించే నుమాయిష్ రెండు రోజుల కిందట మొదలైంది. బయట మార్కెట్లో అంత సులువుగా దొరకని ఎన్నో భిన్న, విభిన్నమైన వస్తువులు ఇక్కడ లభ్యం కావడంతో నగర ప్రజలు తమకి ఇష్టమైన వాటిని కొనుగోలు చేసేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. రోజువారీ వినియోగించే వస్తువులతో పాటు గృహాలంకరణ సామాగ్రి, కాస్మొటిక్స్, ఫుట్ వేర్, ఆభరణాలు, వంట సామగ్రి, ఎలక్ట్రానిక్ పరికరాలు, ఫర్నిచర్, దుస్తులు, బ్యాగులు, కలంకారి వస్తువులు, హస్తకళలు, నేత చీరలు, స్టేషనరీతో పాటు వివిధ రకాల స్టాల్స్ ఏర్పాటు చేశారు.



# అందుబాటులోకి 'ఎ టు జెడ్ ఫ్లైఓవర్'

నేడు ప్రారంభించనున్న సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి కార్యక్రమం(ఎస్ఆర్‌డిపి) ద్వారా జూపార్కు నుండి ఆరాంఘర్ వరకు చేపట్టిన ఆరు లేన్‌ల అతిపెద్ద ఫ్లైఓవర్(ఎ టు జెడ్ ఫ్లైఓవర్) అందుబాటులోకి రానున్నది. ఈ ఫ్లైఓవర్‌ను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోమవారం ప్రారంభించనున్నారు. నగరంలో పివి నరసింహారావు ఫ్లైఓవర్ తర్వాత రెండో ఫ్లై ఓవర్‌గా నిలుస్తుంది. రూ.736 కోట్ల అంచనా వ్యయంతో సుమారు 4 కిలోమీటర్ల పై బడిన పొడవు గల 6 లేన్‌ల ఫ్లై ఓవర్‌ను చేపట్టారు. మహాత్మాగాంధీ బస్ స్టేషన్(ఇమ్లిబన్ బస్ స్టేషన్) నుండి ఆర్‌టిసి బస్సులతో పాటు ప్రైవేట్ బస్సులు ఇతర వాహనాలు రోజుకు 1700 నుండి 2000 వరకు రోజు ఇతర ప్రాంతాలకు వెళుతుంటాయి. ఆరాంఘర్ నుండి జూపార్కు వరకు ట్రాఫిక్ సమస్య లేకుండా నేరుగా వెళ్లేందుకు ఆరు లేన్‌ల అతి పెద్ద ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టారు. హైదరాబాద్‌లో పివి నరసింహారావు ఎక్స్‌ప్రెస్ ఫ్లై ఓవర్ 4 లైన్‌ల ఫ్లైఓవర్ కాగా ఆరాంఘర్ ఫ్లై ఓవర్ ఆరు లైన్‌లతో 4 కిలోమీటర్ల పొడవుతో చేపట్టారు. ఎస్ఆర్‌డిపి ద్వారా చేపట్టిన అతి పెద్ద ఫ్లైఓవర్‌గా నిలుస్తుంది. ఈ నేపథ్యంలోనే ఆరాంఘర్ ఫ్లై ఓవర్ ప్రధాన ఫ్లై ఓవర్‌ను ప్రారంభించడంతో వాహన దారులకు ఇబ్బందులు తొలగిపోనున్నాయి. ఈ ఫ్లైఓవర్‌కు సంబంధించిన మిగతా పనులు ఇరువైపులా ర్యాంపులు, సర్వీస్ రోడ్డు వచ్చే మార్చి, 2025 వరకు పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు.



**హెచ్‌సిటీలో మరిన్ని ప్రాజెక్టుల నిర్మాణం..** ప్రజాపాలన ప్రజా ప్రభుత్వంలో హైదరబాద్ ఇమెజ్‌ను అంతర్జాతీయ స్థాయిలో ప్రసిద్ధి గావించే నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి హైదరాబాద్ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో హైద్రాబాద్‌లో వ్యూహాత్మక పథకాలను ఒకే గొడుగు కిందికి తెచ్చి సమగ్ర ప్రగతి చేసేందుంకు హెచ్ సిటీ (హైదరాబాద్ సిటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ట్రాన్స్పాఫరెన్సీ ఇన్నోవేటివ్ ) ద్వారా రూ.7032 కోట్లతో 38 పనులను చేపట్టేందుకు పరిపాలన అనుమతి ఇచ్చారు. ఈ నిధులతో సుమారు 38 పనులలో ఫ్లై ఓవర్లు, అండర్ పాస్‌లు, ఆర్ఓబిలు చేపట్టనున్నారు. పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ ప్రధాన కేంద్రంగా ఉన్న కెబిఆర్ పార్కు నలు వైపులలో జంక్షన్ వద్ద ట్రాఫిక్ రద్దీ లేకుండా నేరుగా వెళ్లేందుకు ప్రతి జంక్షన్ వద్ద ఒక అండర్ పాస్‌తో కలిపి, ఫ్లైఓవర్లు నిర్మించనున్నారు. 4 ఫ్లైఓవర్‌లు, మరో 4 అండర్ పాస్‌లు నిర్మాణాలు పూర్తయితే ట్రాఫిక్ చిక్కులు తప్పనున్నాయి.




## శాంతిభద్రతలకు సహకారం

ఛత్రినాక సిఐని కలిసిన సిపిఐ నాయకులు



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఛత్రినాక పోలీసు స్టేషన్ నూతన ఇన్‌స్పెక్టర్ కె.నాగేంద్ర ప్రసాద్‌వర్మను గౌలిపురా డివిజన్ సిపిఐ కౌన్సిల్ నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా శాంతిభద్రతలకు తమ పార్టీ తరపున సహకారం అందిస్తామని సిపిఐ నాయకులు తెలిపారు. డివిజన్ పరిధిలో నిరంతరం ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ఇన్‌స్పెక్టర్‌కు వివరించారు. ముఖ్యంగా డివిజన్ పరిధిలోని వివిధ వైన్స్, బార్ల ముందు మందుబాబుల వాహనాలు పార్కింగ్ వల్ల రహదారులపై వెళ్ళే వాహనదారులతోపాటు పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అదే విధంగా ఛత్రినాక పాత పోలీసు స్టేషన్ అక్రమ పార్కింగ్ కు అడ్డాగా మారిందని, సిఐ దృష్టికి తీసుకువెళ్లారు. అదేవిధంగా గౌలిపురా నిజాం కాలము నాటి ఔట్ పోలీసు స్టేషన్ ను మరమత్తులు చేపట్టి ఓ కానిస్టేబుల్ ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. దీంతో సిఐ సానుకూల స్పందించి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారని సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు గడ్డమీది చంద్రమోహన్ గౌడ్ తెలిపారు. సిఐని కలిసిన వారిలో జిల్లా కౌన్సిల్ అటుకుల రాజు ,డివిజన్ సహాయ కార్యదర్శి పి. సునీల్ కుమార్, సీనియర్ నాయకులు ఎన్ ఆర్ శ్రీనివాస్ రావు తదితరులు ఉన్నారు.

## అయ్యప్ప సొసైటీలో అక్రమ నిర్మాణం కూల్చివేత

ప్రధాన రహదారిని ఆనుకుని ఉన్న భవనం

బిల్డింగ్ అక్రమ నిర్మాణమని ఇప్పటికే తేల్చిన హైకోర్టు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** అక్రమ నిర్మాణాలపై హైడ్రా దూకుడు ప్రదర్శిస్తోంది. మాదాపూర్ అయ్యప్ప సొసైటీ 100 ఫీట్ రోడ్‌లో అక్రమంగా నిర్మించిన 5 అంతస్తుల అక్రమ కట్టడాన్ని సోమవారం ఉదయం హైడ్రా అధికారులు కూల్చివేతలు ప్రారంభించారు. కూల్చివేత ప్రక్రియ ప్రారంభించిన హైడ్రా సిబ్బంది బాహుబలి క్రేన్‌ను సైతం రంగంలోకి దించారు. అయ్యప్ప సొసైటీలో 100 ఫీట్ రోడ్డులో ప్రధాన రహదారికి ఆనుకొని అక్రమంగా నిర్మించిన 5 అంతస్తుల భవన నిర్మాణంపై స్థానికుల నుంచి ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో పోలీసులు, హైడ్రా డిఆర్ఎఫ్ బృందాలు భారీగా మోహరించారు. అక్రమ నిర్మాణమని తేల్చిన జిహెచ్ఎంసి, భవన యజమానులకు గతేడాది నోటీసులు ఇచ్చింది. ఇప్పటికే హైకోర్టు కూడా దానిని అక్రమ నిర్మాణమని నిర్ధారించింది. ఈ నేపథ్యంలో శనివారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ భవనాన్ని పరిశీలించారు. ఈ క్రమంలో ఆదివారం కూల్చివేత చేపట్టారు. భవనం మెయిన్ రోడ్డు పక్కనే ఉండటంతో విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు. అక్రమ కట్టడానికి సంబంధించి 2024లో జిహెచ్ఎంసి అధికారులు నోటీసులు ఇవ్వటంతో పాటు కొంత భాగాన్ని సైతం కూల్చివేశారు. అయినప్పటికీ నిర్మాణదారులు వెనక్కి తగ్గకుండా మళ్లీ నిర్మాణాన్ని కొనసాగించారు. ఫిర్యాదు అందుకున్న హైడ్రా యంత్రాంగం కూల్చివేత ప్రక్రియ చేపట్టింది.

**ప్రమాణాలు పాటించకుండా నిర్మాణాలు..**

శేరిలింగంపల్లి మండలం ఖానామెట్ విలేజీలోని అయ్యప్ప సొసైటీ సర్వే నెంబరు 11/5 లో ప్లాట్ నెంబరు 5/13 పేరిట 684 గజాలలో అక్రమంగా నిర్మించిన 7 అంతస్తుల భవనాన్ని నిర్మాణదారులు ఎలాంటి ప్రమాణాలు పాటించకుండా నిర్మించారని హైడ్రా గుర్తించింది. జిహెచ్ఎంసి నోటీసులు, హైకోర్టు ఉత్తర్వులను పట్టించుకోకుండా సెల్లార్, గ్రౌండ్‌ఫ్లోర్‌తో పాటు 7 అంతస్తుల భవనాన్ని నిర్మించడంపై స్థానికుల ఫిర్యాదు మేరకు హైడ్రాకు ఫిర్యాదులు అందాయి. 100 అడుగుల విస్తీర్ణంలో ముందు ఉన్న రహదారికి ఆనుకుని ఎలాంటి సెట్ బ్యాక్‌లు వదలకుండా, తగిన పార్కింగ్ సౌకర్యం, ఫైర్ సేఫ్టీ జాగ్రత్తలు తీసుకోకుండా సెల్లార్‌లోనే కిచెన్ నిర్మాణానికి ఏర్పాట్లు చేయడంతో హైడ్రా ఈ చర్యలు తీసుకుంది. కూల్చివేతకు సంబంధించి షోకాజ్ నోటీసుతో పాటు హైకోర్టు ఆదేశాలను పట్టించుకోకుండా భవనాన్ని నిర్మించడాన్ని హైడ్రా కమిషనర్ తీవ్రంగా పరిగణించారు.



**అనుమతులిచ్చిన అధికారులపై చర్యలకు సిఫార్సు చేస్తాం..**

అక్రమ భవన నిర్మాణానికి సంబంధించి నిర్మాణ అనుమతులు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రభుత్వానికి నివేదిక అందచేస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడించారు. అయ్యప్ప సొసైటీలో వందల మంది విద్యార్థులు, ఉద్యోగులు పలు అక్రమ కట్టడాల్లో నివసిస్తున్నారన్నారు. ఆయా భవనాలకు ఫైర్ సేఫ్టీ, నిర్మాణ అనుమతులు లేవన్నారు. ఈ అంశం పైన జిహెచ్ఎంసి కమిషనర్‌తో సమీక్షిస్తామన్నారు. అక్రమ నిర్మాణాలతో మురుగు నీటి వ్యవస్థ కూడా బాగా దెబ్బతిందన్నారు. మలమూత్రాలు రోడ్డు పైకి వస్తున్నాయని స్థానికులు ఫిర్యాదు చేస్తున్నారని, దుర్గంధభరిత వాతావరణంలో రాకపోకలు సాగించాల్సి వస్తోందని, ఇది మౌలిక సదుపాయాలపై అధిక భారం వల్ల జరుగుతోందన్నారు. అయ్యప్ప సొసైటీలో అక్రమ నిర్మాణాలను అడ్డుకునేందుకు జిహెచ్ఎంసి కమిషనర్‌తో సమీక్ష నిర్వహించి, సమన్వయంతో చర్యలు తీసుకుంటామన్నారు. కూల్చివేతలకు సంబంధించి హైకోర్టు స్పష్టమైన ఆదేశాలుంటే వెంటనే చర్యలు తీసుకుంటామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ చెప్పారు.

## ఔత్సాహిక రచయితలకు శిక్షణ



**ప్రజాపక్షం/ఖైరతాబాద్ :** సినీ టీవీ రచయిత, దర్శకుల శిక్షణా శిబిరం ఆదివారం రవీంద్రభారతిలో ముగిసింది. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో, భారతి కల్చరల్ అకాడమీ, ఓం సాయి తేజ ఆర్ట్స్ సహకారంతో తెలుగు టెలివిజన్ రచయితల సంఘం ఈ శిబిరాన్ని రెండు రోజులు పాటు నిర్వహించింది. రచయితల సంఘం ఫౌండర్ ప్రెసిడెంట్ నాగబాల సురేశ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రముఖ దర్శకులు వి.ఎన్.ఆదిత్య , దర్శకులు వీర శంకర్, ప్రముఖ నిర్మాత,దర్శకులు తమ్మారెడ్డి భరద్వాజ , రాజ్ కందుకూరి, యట సత్యనారాయణ ఔత్సాహిక రచయితలకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా రజాకర్ చిత్ర దర్శకులు యాట సత్యనారాయణను ఘనంగా సత్కరించారు. అనంతరం శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్ ప్రదానం చేశారు. కార్యక్రమంలో కె.ఎల్ స్టూడియోస్ అధినేత లక్ష్మ ణ్, రచయితల సంఘం అధ్యక్షులు ప్రేమ్ రాజ్ , ప్రధాన కార్యదర్శి కర్ర నరేందర్ రెడ్డి,కోశాధికారి చిత్తరంజన్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన చిన్నారుల నాట్య ప్రదర్శన



శభాష్ అనిపించుకొంటున్న సహస్ర




కూచిపూడిలో రాణిస్తున్న శ్లోకాదిత్రి

**ప్రజాపక్షం/ఖైరతాబాద్ :** నగరంలోని ఉప్పల్‌కు చెందిన కాటూరి సహస్ర కూచిపూడి నృత్యంలో రాణిస్తూ అందరిచేత శభాష్ అనిపించుకొంటున్నది. 12ఏళ్ల వయస్సులోనే పలు వేదికలపై కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శించి, ప్రశంసలు అందుకొంటున్నది. తల్లిదండ్రు లు కాటూరి రాఘవాచార్య, రాగిణి ముద్దుల కుమార్తె సహస్ర బోడుప్పల్‌లోని సిద్ధార్థ్ పబ్లిక్ స్కూల్‌లో 6వ తరగతి చదువుతున్నది. గురువు అడప భరణికుమారి శిష్య బృందంలో ఒకరిగా ఉన్న సహస్ర ఇప్పటికే మూడు అవార్డులు పొందడం విశేషం.

శ్లోకాదిత్రి పదకొండు ఏళ్ల వయసులోనే కూచిపూడిలో చక్కగా రాణిస్తున్నది. నగరంలోని బోడుప్పల్‌కు చెందిన ఎం.కృష్ణామాచార్యులు, దివ్య దంపతుల కూతురు శ్లోకాదిత్రి స్థానిక పల్లవి మోడల్ స్కూల్‌లో ఆరవ తరగతి చదువుతున్నది. గురువు అడప భరణికుమారి దగ్గర కూచిపూడి నృత్యం నేర్చుకొంటూ ఇప్పటికే అరుణాచలం, శిల్పారామం, రవీంద్రభారతి వేదికలపై అద్భుతంగా కూచిపూడి నృత్యం ప్రదర్శన చేసి, పలు అవార్డులు స్వీకరించింది.

## సచివాలయ సంఘం నూతన కమిటీ

అధ్యక్షుడిగా గిరి శ్రీనివాస్‌రెడ్డి



ప్రజాపక్షం/హైదరాబాద్: హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ తెలంగాణ సచివాలయ సంఘం అధ్యక్షునిగా గిరి శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జె.ప్రేమ్(దేవేందర్) ఎన్నికయ్యారు. తెలంగాణ సచివాలయ సంఘం ఎన్నికలు శనివారం నిర్వహించగా, ఆదివారం ఎన్నికల ఫలితాలను అధికారికంగా ప్రకటించారు. అధ్యక్షుడిగా గిరి శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎం.నవీన్ కుమార్ (జనరల్),అయేష తబస్సుం(మహిళా), జనరల్ సెక్రటరీగా జె ప్రేమ్(దేవేందర్), అదనపు కార్యదర్శిగా రాము భూక్యా, సంయుక్త కార్యదర్శులు కె.శ్రీనివాస్ రెడ్డి (ఆర్గనైజేషన్), ఎల్.నీరజాక్షి(మహిళా విభాగం), డి.వంశీధర్‌రెడ్డి (స్పోర్ట్స్), యామిని కనకతార( కల్చరల్ ), రాజేశ్వర్(పబ్లిసిటీ) , కోశాధికారి వి.కైలాసం విజయం సాధించారు. అలాగే 31 శాఖల నుంచి ఆయాశాఖలకు చెందిన ప్రతినిధులుగా ఎన్నికయ్యారు. ఎన్నికల ఫలితాలను ఎన్నికల అధికారి ఎన్. శంకర్ వెల్లడించారు.

## నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** నగరంలోని వివిధ ప్రాంతాల్లో సోమవారం విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్లు సిబిడి సి–2 ఎడిఇ జి.నాగేశ్వర్‌రావు తెలిపారు. విద్యుత్తు లైన్ల మరమ్మతులు, విద్యుత్ లైన్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మల నరికివేత కారణంగా గోల్నాక చర్చి, అశోక్‌నగర్, తిలక్‌నగర్, రోడ్‌నెంబర్6,(ఛేనెంబర్), కూరగాయల మార్కెట్ పరిసర ప్రాంతాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిచిపోనున్నట్లు తెలిపారు. జిందాతిలిస్మత్, శంకర్‌నగర్, దుర్గానగర్, అన్నపూర్ణనగర్ ఏరియాల్లో మధ్యాహ్నం 12 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు, మధురనగర్, బతుకమ్మకుంట, పోచమ్మ బస్తీ, చెంచు బస్తీ పరిసర ప్రాంతాల్లో మధ్యాహ్నం 2.30గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు, పటేల్ నగర్, కృష్ణా నగర్, అంబేద్కర్ నగర్, ఆజాద్‌నగర్, వడ్డెర బస్తీ పరిసర ప్రాంతాల్లో మధ్యాహ్నం 3.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్తు రాదని వివరించారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించి, సహకరించాలని ఆయన కోరారు.

# మహానగరి

## ఇసినగర్ సొసైటీకి నూతన సభ్యుల ఎన్నిక

**ప్రజాపక్షం/చర్లపల్లి :** చర్లపల్లి ఇసీఐఎల్ ఎం ప్లాయిస్ కోఅపరేటివ్ హౌసింగ్ సొసైటీ ఎన్ని కల్లో పోటీ చేసిన రెండు ప్యానెల్ ఇసి నగర్ డెవల ప్మెంట్ ఫోరం, ఇసి నగర్ ఐక్య వేది కలు పోటాపోటీగా తలపడ్డాయి. డెవలప్మెంట్ ఫోరంనుండి నలుగురు, ఐక్యవేదిక నుండి ఇద్దరు సభ్యులు గెలుపొందారు. ఇందులో పి.బిక్షపతి,కె ఇందిర, సిహెచ్ పద్మిని, బి.బాల య్య, ఎంజగ్గరాజు, ఎవిఎస్ వర్మ, బి.శ్రావణ్కుమార్లు సభ్యులుగా గెలు పొందారని ప్రకటించారు. కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

## విశ్వకర్మ నూతన కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/నాగారం :** కీసర మండల విశ్వబ్రహ్మణ,విశ్వకర్మ సంఘం నూతన కమిటీని ఆది వారం ఎన్నుకున్నారు. అధ్యక్షు డిగా ఉప్పులోజి రాఘవేంద్ర, ప్రధాన కార్యదర్శి సింగోజు చందుచారి, కోశాధికారిగా గుడ్డోజి కనకచారి, ఉపాధ్యక్షులుగా కాసోజు సంపత్, కృష్ణచారి,ఉపకార్యదర్శిగా రవిచారి, సలహాదారులు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా వారిని సభ్యులు అభినందనలు తెలిపారు.

## మన్నె సుబ్రమణ్యంకు సిఎం నివాళి



**ప్రజాపక్షం/చర్లపల్లి :** ప్రముఖ పారిశ్రామికవేత్త,సంఘ సేవకు డు మన్నె సుబ్రమణ్యం ఇటీవల హఠాన్మరణం చెందాడు. చర్ల పల్లి శ్రీకృష్ణ కన్వెన్షన్ హాల్లో ఆదివారం నిర్వహించిన మన్నె సుబ్రమణ్యం పెద్ద కర్మ కార్యక్ర మానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు వేం.నరేందర్రెడ్డిలు హాజరై ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు నర్సిరెడ్డి,మాజీ ఎంఎల్ఎ సుధీర్రెడ్డి, మందుముల పరమేశ్వర్రెడ్డి, వజ్రేష్ యాదవ్, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

### టిటిడి బోర్డు సభ్యుల నివాళి



**ప్రజాపక్షం/చర్లపల్లి :** ఇటీవల అకాల మరణం చెందిన తెలుగు దేశం పార్టీ రాష్ట్ర నాయకులు, పారిశ్రామికవేత్త మన్నె సుబ్రమణ్యం పెద్ద కృర్మకు తిరుమల తిరుపతి పాలక మండలి సభ్యులు, టిడిపి జాతీయ అధికార ప్రతినిధి నన్నూరి నర్సిరెడ్డి ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్రెడ్డి, టిజికెమూర్తి, సాయి నాగార్జున, సాంబశివరావు,టి హరికృష్ణ,రామ్మోహన్రావు, తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్య సేవలే లక్ష్యం



**ప్రజాపక్షం/ నిజాంపేట్ :** మానవ సేవయే మాధవ సేవగా ఆసుపత్రులు పనిచేయాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి వివేకానంద అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన రీచ్ హాస్పిటల్ను ఎమ్మెల్యే కెపి వివేక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వివేక్ మాట్లాడుతూ నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలను అందించడమే లక్ష్యంగా ప్రైవేటు ఆసుపత్రులు పనిచేయాలని సూచించారు. కారక్రమంలో కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ దన్రాజ్ యాదవ్, బిఆర్ఎస్ ఎన్ఎంసి అధ్యక్షుడు రంగ రాయ ప్రసాద్, కార్పొరేటర్లు గాజుల సుజాత, పాల్గొన్నారు.

## పేట్లో సంక్రాంతి సంబురాలు



**ప్రజాపక్షం/ నిజాంపేట్ :** రంగుల హరివల్లు సంక్రాంతి సంబురాలని రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు కాసాని వీరేశ్ ముది రాజ్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని బాచుపల్లిలోని కాసాని కౌసల్య ఫామ్ హౌస్లో కాకతీయ కమ్మ సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి సంబురాలను నిర్వహించారు.ప్రజలంతా సంక్రాంతి సంబురాలను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో గూడూరి సత్యనారాయణ, వారణాసి రామ్ పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యలు పరిష్కరిస్తా

### మాజీ ఎంపిటిసి అశోక్రెడ్డి




**ప్రజాపక్షం/శామీర్పేట :** తాగునీటి సమస్యలపై దృష్టి సారిస్తున్నామని మాజీ ఎంపిటిసి సరసం అశోక్రెడ్డి అన్నారు. ఆదివారం శామీర్పేట మండలం మజీద్పూర్లోని ప్రజయ్హోమ్స్లో తాగునీటి సమస్యపై స్పందించి కార్యదర్శితో కలిసి పరిశీలించారు. తాగు నీటి సమస్య ఉందని స్థానికులు తన దృష్టికి తెచ్చారని, కావాల్సిన ఎలక్ట్రిక్ మోటార్ను తన సొంత ఖర్చులతో ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వేణుగోపాల్, ఎఎంసి డైరక్టర్ బిక్షపతి, కాలనీ వాసులు ఉన్నారు.

## కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని వినతి



**ప్రజాపక్షం/దుండిగల్ :** దుండిగల్ మున్సిపాలిటీ పరిధి రెండవ వార్డులోని సాయి సంకల్ప్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కౌన్సిలర్ గోపాల్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ను మర్యాదపూర్వకంగా కలిసి సాయి సంకల్ప్ కాలనీలోని పలు సమస్యలతో వినతిపత్రం అందజేశారు. రోడ్డు నెంబర్ 6,7,8 వీధులల్లో నిలిచిపోయిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులతో పాటు రోడ్ నెంబర్ 4లో రోడ్డు మంజూరు అయినా ఇంకా పనిలో చేపట్టడం లేదని, అదే విధంగా వీధి దీపాలు లేకపోవడంతో దొంగల బెడద తీవ్రంగా ఉందని, నీటి సమస్య తదితర విషయాలను అయన దృష్టికి తీసుకొచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు ధారా మహేష్, రాజు గౌడ్, చిరంజీవి, నాగులూరు ప్రవీణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్పీకర్ ప్రసాద్కుమార్కు గౌతమ్కుమార్ శుభాకాంక్షలు



**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర స్పీకర్ ప్రసాద్కుమార్ను ట్రైసా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్కుమార్ , హైదరాబాద్లోని అయన నివసంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు రాష్ట సంయుక్త కార్యదర్శిమనోహర్ చక్రవర్తి, ట్రైసా వికారాబాద్ జిల్లా అధ్యక్షులు బి,కృష్ణయ్య , ప్రధాన కార్యదర్శి విజయేందర్ ,శ్రీనివాస్రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

## తట్టేపల్లి కేంద్రంగా ఎర్రమట్టి అక్రమ దందా

ప్రభుత్వ ఆదాయానికి గండి

నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు

మాయమవుతున్న గుట్టలు

పత్తాలేని రెవెన్యూ,మైన్స్, ట్రాన్స్ పోర్టు అధికారులు





**ప్రజాపక్షం/తాండూరు :** తట్టేపల్లి కేంద్రంగా ఎర్రమట్టి అక్రమంగా తరలి పోతుంది. విచ్చల విడిగా ఎర్రమట్టి తవ్వకాలు చేపడుతూ ఖనీజ సంపదను కొల్లగొట్టుతున్నారు. లాట్రైట్ తవ్వకాలకు అనుమతులు పొందిన యాజమానులు నిబంధనలను తుంగలో తొక్కిన అక్రమార్కులు తమ ఇష్టరాజ్యంగా తవ్వకాలు చేపడుతున్న అధికారులకు సవాల్ విసురుతున్నారు. తాండూరు నియోజవర్గంలోని పెద్దేముల్ మండలం పరిధి తట్టేపల్లి కర్నాటక సరిహద్దు ప్రాంతం ఉండడంతో ఇక్కడి అధికారులు ఎవ్వరు కూడా కన్నెత్తి చూడటం లేదు. దీంతో అక్రమ మట్టి తవ్వకాలకు అడ్డుఅదుపు లేకుండా పోయింది. తట్టేపల్లి రెవెన్యూ పరిధిలో పెద్దఎత్తున్న ల్యాట్రైట్ గనులు వెలసినాయి. మరి కొన్నింటికి అనుమతులు ఉన్న మరి కొన్నింటికి ఎలాంటి అనుమతులు లేకుండా ఎర్రమట్టిని తరలించి దండుకుంటున్నారు. ఈ ప్రాతం ఎర్రమట్టికి పెట్టింది పేరుగా ఉంది. ఎర్ర మట్టితో పెద్ద గుట్టలు సైతం ఉన్నాయి. గుట్టలపై కన్నేసిన అక్రమార్కుల చేతులలో అట్టే కరిగి పోతున్నాయి. ఈ ప్రాంతం నుండి ప్రతి రోజు వంద లాది లారీలు, భారి టిప్పర్ల ద ద్వారా ఓవర్ లోడ్తో ఎర్రమట్టిని తరలిస్తున్నారు. ఓవర్ లోడ్ ను నియంత్రించాల్సిన అధికారులు నెలవారిగా మాముళ్ళు అందుకుని అటువైపు కన్నెత్తి చూడటం లేదన్న ఆరోపణలు ఏకంగా లారికి నెలకు ఇంత ఇవ్వాలని ఒప్పందం చేసుకున్నారన విమర్శలు వ్యక్తమవుతున్నాయి. లేదంటే విధిగా తనిఖీలు చేపట్టి ఓవర్ లోడ్తో వెళ్తున్న లారీలపై ఫైన్ వేస్తామని హెచ్చరించినట్లు సమాచారం. ఎలాగైన అధికారులు నెల వారి మాముళ్ల అందిస్తున్నామని ఓవర్ లోడ్కు అడ్డుఅదుపు లేకుండా పోయింది. క్వారీ నిర్వహకులు ఎర్రమట్టిని స్థానికంగా సిమెంట్ ఫ్యాక్టరీలకు తరలింపు అనుమతులు పొంది వేరే ప్రాంతాలకు మట్టి తరలిస్తున్నారు. గత సంవత్సరం ఏకంగా సబ్కలెక్టర్ ఎర్ర మట్టి లారీని తనిఖీ చేయగా అక్రమంగా వేరే ప్రాంతానికి తరలిస్తున్నట్లు బయపడిన విషయం తెలిసిందే. దీంతో ఆ క్వారీ నిర్వహకులకు హెచ్చరించడంతో పాటు లారీకి భారిగా ఫైన్ వేసిన విషయం తెలిసిందే. ఇప్పటికైన ఉన్నతాధి కారులు స్పందించిన తట్టేపల్లి కేంద్రంగా సాగుతున్న ఎర్రమట్టి అక్రమ రవాణపై చర్యలు తీసుకోని ప్రభుత్వ ఆధాయానికి గండిపడకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## సిపిఐ కార్యకర్త నరసింహ్మా మృతి పార్టీకి తీరని లోటు

### సిపిఐ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కార్యదర్శి ఉమా మహేష్

**కుత్బుల్లాపూర్/ప్రజాపక్షం :** నాటి నుంచి నేటి వరకు సిపి ఐ పార్టీకి ఒక నిబద్ధతతో పని చేసిన కార్యకర్త సింగారం నరసింహ మృతి పార్టీకి తీరని లోటని సిపిఐ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కార్యదర్శి ఉమామహేష్ అన్నారు. జగద్గిరిగుట్ట డివిజన్ అంజయ్య నగర్లోని ఆయన నివాసానికి చేరుకున్న సిపిఐ నాయకులు ఆయన కు నివాళ్ళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాఖ సహయ కార్యదర్శిగా పని చేసిన ఘనత తనకు దక్కుతుందన్నారు. సాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొన వారి పూర్వీకుల ఉద్యమ స్ఫూర్తి తో మలిదశ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తన వంతుగా ఉద్యమంలో పాల్గొని తన దైన శైలిలో ప్రత్యేక రాష్ట్ర ఆవశ్యకతను తెలిపిన నర్సింహ తన కృషిని పార్టీ ఎన్నడూ మరువలేదన్నారు. అనంతరం ఆయనకు నివాళ్ళులర్పిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సహయ కార్యదర్శి కత్తుల దుర్గయ్య, శాఖ కార్యదర్శి వెంకటేష్, ప్రవీణ్, రాములు, సీనియర్ నాయకులు డప్పు రామస్వామి, బాబు, వెంకన్న, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతుభరోసా వెంటనే ఇవ్వాలి

### బోర్డులు , ప్లకార్డులతో రైతులు నిరసన



**ప్రజాపక్షం/మోమిన్పేట్ :** వికారాబాద్ నియోజకవర్గంలోని మోమిన్నపేట్ మండలంలో రైతుబంధు, భరోసా ఎప్పుడిస్తావ్ అంటు వికారాబాద్ బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే అనంద్ ,రైతులతో కలిసి బోర్డులు ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు భరోసా బకాయిలు మొత్తం చెల్లించాలని లేని యెడల కాంగ్రెస్ నాయకులు ఊర్లల్లో తిరిగే పరిస్థితులు కూడా లేదని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోమోమిన్నేట్ మండలపార్టీ అధ్యక్షులు వెంకట్ , నర్సింహ రెడ్డి , విష్ణువర్ధన్రెడ్డి ,రామచంద్రరెడ్డి , శ్రీకాంత్గౌడ్ , తిరుపతిరెడ్డి ,మహబూబ్హలీ,మాజీ సర్పంచు శ్రీనివాస్రెడ్డి,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన విద్యార్థులందరికీ నాణ్యమైన విద్య

### కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్/ప్రజాపక్షం :** బడుగు బలహీన విద్యార్థులందరికి నాణ్యమైన విద్యను అందించడంలో తమ వంతు బాధ్యతను నిర్వహించాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మేడ్చల్ జిల్లా టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్ ను ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ పాల్గొని ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమ సమాజాభివృద్ధికి కృషి చేయాలని ఉపాధ్యాయులను కోరారు. పెండింగ్ డిఎలను సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మండల అధ్యక్ష, కార్యదర్శులు పురుషోత్తం, కుమారస్వామి, జిల్లా కార్యదర్శులు రమేష్ కుమార్, పాల్గొన్నారు.

### నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

అనేక నిధులు వెచ్చించి వెంకటేశ్వర నగర్ కాలనీ అభివృద్ధి పరిచామని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు. కుత్బు ల్లాపూర్ డివిజన్ వెంకటేశ్వరనగర్ నందు ఆదివారం జరిగిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణకు ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న రోజులలో కాలనీని మరింత అభివృద్ధి పరుస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కె.ఎం.గౌరీష్, సత్ జ్ఞాన్ స్కూల్ చైర్మన్ లయన్ మల్లేశం, డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు కిషోర్ చారి, వెంకటేశ్వరనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.వి.మధుకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మనోహర్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి, మహేష్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ భగవాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు మిగిలింది నిరాశే



**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి :** కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన రైతులకు రైతుబంధు అందించలేని దుస్థితిలో కాంగ్రెస్ ఉన్నదని బిఆర్ఎస్ పార్టీ మదంల మైనార్టీ సెల్ అధ్యక్షులు గాయజ్ తెలిపారు. కాంగ్రెస్ మాయ మాటలు తప్ప ప్రజలకు మేలు చేసి పనులు చేయడం లేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రైతులకు రైతు బంధు ఎకరాకు 15,000వేలు ఇస్తామని చెప్పి సంవత్సరం గడిచిన రైతు బంధు ఇవ్వలేదని, రైతులు పంట సాయం కోసం ఎదురుచూసి నిరాశే మిగిలిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రైతుబందు 15వేలు ఇస్తామని 12వేలు ప్రకటించడం రైతులను మోసం చేసిందన్నారు. సంవత్సరం రైతుబంధు తోపాటు రైతు ఖాతలో జమ చేయాలని బిఆర్ఎస్ పార్టీ తరపున డిమండ్ చేస్తున్నామన్నారు. మిగిలిన రైతులకు ఇవ్వల్సిన 2లక్షల రుణమాఫీ ఇంకా చాల మందికి కాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అంటూనే రైతులను మోసం చేస్తున్నారన్నారు.

## పేదలను ఆదుకోవడమే ప్రభుత్వ ధ్యేయం

### తాండూరు ఎంఎల్ఎ బుయ్యని మనోహర్రెడ్డి



**ప్రజాపక్షం/తాండూరు :** రాష్ట్రంలో సీఎం రేవంత్రెడ్డి సమక్షంలో కొనసాగుతున్న ప్రజా ప్రభుత్వంలో పేదలకు పెద్దపీట వేస్తుందని తాండూరు ఎంఎల్ఎ బుయ్యని మనోహర్రెడ్డి అన్నారు. అనారోగ్యంతో బాదపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన తాం దూరు నియోజకవర్గంలోని 98మంది లబ్దిదారులకు ఆదివారం తాండూరు ఎంఎల్ఎ క్యాంపు కార్యాలంలో దాదాపు రూ.42లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎంఎల్ఎ మనోహర్రెడ్డి చేతులు మీదు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ పేదలను ఆదుకోవడంతో తమ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు.ఈ కార్యక్రమంలో తాండూరు మున్సిపల్ చైర్పర్సన్ స్వప్న పరిమళ్, తాండూరు మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ బాల్రెడ్డి, వైస్ చైర్మన్ నర్సింహరెడ్డి, కోట్పల్లి మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ సాయిని నారాయణరెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, కౌన్సిలర్లు నీరాజాబాల్రెడ్డి, వివిధ గ్రామల లబ్దిదాలు ఉన్నారు.

## ఓవర్ లోడ్తో వెళ్తున్న ఎర్రమట్టి టిప్పర్ బోల్తా

### డ్రైవర్కు తప్పిన పెను ప్రమాదం



**ప్రజాపక్షం/పెద్దేముల్ :** ఓవర్ లోడ్తో వెళ్తున్న ఓ ఎర్రమట్టి టిప్పర్ బోల్తా కొట్టిన ఘటన పెద్దేముల్ మండలంలో చోటు చేసుకుంది. పెద్దేముల్ మండల పరిధి తట్టేపల్లి శివారు ప్రాంతంలోని సెవన్ స్టార్ క్వారీ నుండి ఎర్రమట్టి నింపుకుని ఓవర్ లోడ్తో తాండూరు వెళ్తున్న టిప్పర్ ఆత్కూర్ తాండ దరి వద్ద ఆదివారం బోల్తా పడింది. ఈ ఘటనలో డ్రైవర్ ప్రాణ పాయం నుండి బయటపడ్డాడు. టిప్పర్ డ్రైవర్ మున్నకు మాత్రం స్వల్పా గాయాల పాలైనట్లు తెలిసింది. ముందు నుండి ఏలాంటి వాహనాలు రాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనను చూసిన వారు పెను ప్రమాదమే తప్పింది చర్చించుకుంటున్నారు.

## కేంద్ర ప్రభుత్వసంక్షేమ పథకాలను వినియోగించుకోవాలి: కార్పొరేటర్



**ప్రజాపక్షం/మల్కాజిగిరి :** కేంద్ర ప్రభుత్వం అమలు చేసే ప్రజా సంక్షేమ పథకాలను అర్హులందరూవినియోగించుకోవాలని మౌలాలి కార్పొరేటర్ సునీత శేకర్ యాదవ్ అన్నారు. ఆదివారం మలాలిలో జరిగిన కేంద్ర ప్రభుత్వ పథకాల అవగాహనా కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తోందని, వీటి గురించి ప్రతి ఒక్కరూ ఏ విధంగా వీటిని పొందాలన్న విషయం తెల్సుకొనే వీలుగా డివిజన్లో ఇకపై ప్రతి శనివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పలువురు మేధావులతో అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ప్రముఖ ఆర్థిక వేత్త సాయిప్రసాద్, బిజెపికి చెందిన నేతలు గున్నాల శేఖర్యాదవ్, సాయిబాబా, బబిత, ప్రసాద్,సాయి బాబు, సంధ్య,లత, మోహనరావు, పాషా, మసూద్, పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన కార్పొరేటర్



**ప్రజాపక్షం/ మల్కాజిగిరి :** మల్కాజిగిరి శాసనసభ్యుడు మర్రి రాజశేఖరరెడ్డిని నూతన సంవత్సర సందర్భంగా గౌతం నగర్ కార్పొరేటర్ మేకల సునీ తా రాము యాదవ్ మ ర్యాద పూర్వకంగా కల్సి శుభాకాంక్షలు తెలిపార. ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలని కాంక్షించారు. తన వంతుగా డివిజన్ అభివృద్ధికి సహకారం అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాము యాదవ్, షేక్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరిస్తా : ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/కాప్రా :** వీరశైవుల సమస్యల పరిష్కారానికి తన వంతుగా సహకారం అందిస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. ఆదివారం కాప్రా వీరశైవుల నూతన సంవత్సర క్యాలెండర్ను ఆయన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాసరెడ్డిలతో కల్సి అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, ధన్పాల్రెడ్డి, విజయ హైస్కూల్ కరస్పాండెంట్ రాజేష్, ప్రవీణ్, వీరశైవ సంఘ ప్రతినిధులు విశ్వనాథం, ఈశ్వరయ్య, శశి కుమార్, బాల్రాజ్, రవి, బండే గౌడ, భీమ శంకర్, గిరిజాపతి తదితరులు పాల్గొన్నారు. మీర్పేట హెచ్బి కాలనీ డివిజన్లోని మంగాపురం కాలనీలోని సాయిబాబా దేవాలయంలో కాలనీ సంక్షేమ సంఘ నూతన క్యాలెండర్ను ఎమ్మెల్యే బండారి, కార్పొరేటర్ ప్రభుదాస్లు ఆవిష్కరించారు.

## ప్రజలకు అందుబాటులో ఉంటా



**ప్రజాపక్షం/కాప్రా :** మల్లాపూర్ డివిజన్లోని వార్డు కార్యాలయంలో సోమవంశ సహస్రార్జున క్షత్రియ సమాజ్, మల్లాపూర్ రెడ్డి సంఘ క్యాలెండర్లను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్రెడ్డితో కల్సి వేర్వేరు కార్యక్రమాల్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను నియోజకవర్గ అభివృద్ధికి అన్ని వేళలా అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘానికి చెందిన కాసం రాజారెడ్డి, శ్రీనివాసరెడ్డి, దయాకర్రెడ్డి, ముత్యంరెడ్డి, రాజిరెడ్డి, కృష్ణారెడ్డి, నర్సిరెడ్డి, పద్మారెడ్డి, ప్రభాకరరెడ్డి, యాకుబ్రెడ్డి, రజనీకాంత్రెడ్డి, క్షత్రియ సమాజ్కు చెందిన సూర్యప్రకాష్ రతన్, సర్వస్, రాజ్కుమార్ జ్యోతి, శ్యాంమనోహర్, గణేష్, వరుణ్, విశాల్, దశరథ్, విక్రమ్, పవన్కుమార్ పాల్గొన్నారు.

## నాణ్యతతో శీతలీకరణ యూనిట్లు



**ప్రజాపక్షం/కాప్రా :** అత్యంత ఆధునిక ఫ్రీజింగ్ టెక్నాలజీతో అత్యున్నత ప్రమాణాలు పాటిస్తూ శీతలీకరణ యూనిట్లను తయారు చేస్తూ నాణ్యతతో తక్కువ ధరలకు అందుబాటులోకి తెచ్చామని రాక్వెల్ఫేర్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ అశోక్గుప్తా తెలిపారు. ఆదివారం ఏఎస్రావు నగర్లో రాక్వెల్ సంస్థ 7వ శాఖనుఫ్రాంచైజ్ యజమాని శివప్రసాద్తో కలిసి ప్రారంభించారు.ఫ్రీజర్లు, వాటర్ కూలర్లు, డిస్పెన్సరీలు, మిఠాయి షోకేజిలుల,బార్ రిఫ్రిజిరేషన్యూనిట్లనుతమ సంస్థ తయారు చేస్తోందన్నారు.

## క్యాలెండర్ను ఆవిష్కరించిన నర్ల



**ప్రజాపక్షం/అల్వాల్ :** మచ్చ బొల్లారంలోని నల్ల పోచమ్మ దేవాలయ కమిటీ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణకు సురేష్ సేవా సమితి వ్యవస్థాపక చైర్మన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు నర్ల సురేష్ ముఖ్య అతిథిగా హాజరై నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నర్ల సురేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జితేందర్, రవి, దశరథ్, రవీందర్ రెడ్డి, నాగేందర్ రెడ్డి, దుర్గేష్, వెంకటేష్, ప్రవీణ్, లాల్, అంజిరెడ్డి, వంశీ, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

